క్లుప్తంగా...

లలిత కళలకు గుర్తింపు అవసరం



గన్‌ఫౌండ్రీ: తెలంగాణ ప్రభుత్వం శాస్త్రీయ సంగీత కళలతో పాటు లలిత కళారూపాలకు పెద్దపీట వేస్తుందని ప్రముఖ సాయితీ వేత్త బ్రహ్మశ్రీ పాములపర్తి వెంకట మనోహర్‌రావు అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రముఖ గాయకుడు ఈశ్వర్ చంద్రసాగర్ ఆధ్వర్యంలో శాస్త్రీయ కర్ణాటక సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు సుభద్రకు సేవారత్న పురస్కారాన్ని అందజేశారు. అనంతరం ఆయన రచించిన భాషా సంగీత సంపుటి పుస్త కాన్ని ఆవిష్కరించారు. సురభి శంకర శర్మ, వరప్రసాద్, విజయ్‌భాస్కర్, ప్రత్యూష పాల్గొన్నారు.

28, 29, 30వ తేదీల్లో జాగృతి తీజ్ పండగ మేళా

సుల్తాన్‌బజార్: మహిళా జాగృతి సంస్థ ఆధ్వర్యంలో అన్నా చెల్లెళ్ల బంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్, వివాహిత రాజస్థానీ మహిళలు ఎక్కువగా జరుపుకునే జాగృతి తీజ్ పండగ మేళాను ఈనెల 28, 29, 30 తేదీల్లో హైదర్‌గూడలోని ఎం.ఎ గార్డెన్‌లో నిర్వహిస్తున్నామని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంస్థ అధ్యక్షురాలు సంగీత భూతాడ, కార్యదర్శి మీనా కాస్లీ వాల్ ఈ మేళాకు సంబంధించి మాట్లాడారు. నిరుపేద మహిళలు తయారు చేసిన జైపూర్ ఆభరణాలు, మృదువైన బొమ్మలు, షోపీస్‌లు, గృహోపకరణలు, రంగు రంగుల రాఖీలు తదితర కళాకృతుల వస్తువులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నామని వారు తెలిపారు.

జూలూరు సత్యనారాయణకు ఆదర్శ స్వర్ణ నంది అవార్డు



అవార్డు అందజేస్తున్న దృశ్యం

అబిడ్స్: ఆదర్శ కళానిలయం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదర్శ స్వర్ణ నంది అవార్డును ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర టూరిజం విభాగం జూలూరి సత్యనారాయణకు అందజేసి అభినందించారు. 30ఏళ్లుగా సామాజిక సేవలు చేస్తూ నల్లమల్ల అడవుల్లో నివసిస్తున్న జూలూరు సత్యనారాయణ సమాజ సేవలను గుర్తించి ఆదర్శ కళా నిలయం ఈ అవార్డును అందజేసింది. నగరంలో జరిగిన కార్యక్రమంలో జూలూరు సత్యనారాయణకు ఆల్ ఇండియా ఆర్యవైశ్యం నాయకులు డాక్టర్ మొగుల్లపల్లి ఉపేందర్‌గుప్తా, ప్రొఫెసర్ కోదండరాం, పోలీస్ హౌసింగ్ చైర్మన్ కోలేటీ దామోదర్ గుప్తా అవార్డులను అందజేసి సత్కరించారు.

అవార్డులతో సమాజంలో గుర్తింపు



అవార్డు గ్రహీతలతో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తదితరులు

గన్‌ఫౌండ్రీ: సమాజంలో అవార్డులు మంచి గుర్తింపును తీసుకువచ్చాయని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. సోమవారం ఆదర్శ్‌నగర్‌లోని బిర్లా సైన్స్ సెంటర్‌లో రితిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురు ప్రముఖులకు ఉత్తమ నంది అవార్డులను ప్రదానం చేశారు. అడిషనల్ డీసీపీ రామ్‌దాస్, ఫిట్‌నెస్ నిపుణులు అనుప్రసాద్, సంతోష్‌కుమార్, ఫౌండేషన్ చైర్మన్ నిత్యచారి పాల్గొన్నారు.

దర్గాలో దట్టీ సమర్పించిన ఎమ్మెల్యే



గోల్కొండ: హజ్రత్ సయ్యద్ షా మీరా హసని హుస్సేని ఖాద్రి బగ్దాది సందల ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. లంగర్‌హౌస్‌లోని ఈ దర్గాలో చిరాగాన్, మిలాప్ కార్యక్రమం జరిగాయి. ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ ఈ కార్యక్రమానికి హాజరై దర్గాకు చాదర్, పట్టీ సమర్పించాడు. దర్గా ముతవలి, సజ్జాదా నషీమ్, సయ్యద్ సాజుద్దీన్, మహ్మద్ ఖాద్రి తదితరులున్నారు.









ఘటం.. వైభవం





చార్మినార్ వద్ద మీరాలంమండి ఆలయ శకటం

భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఘటాలు, ఫలహార బండ్ల ఊరేగింపు

బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాతబస్తీ చార్మినార్ ప్రధాన వీధుల్లో నిర్వహించిన అమ్మవారి ఘటాల పరిసమాప్తి సామూహిక ఊరేగింపు వైభవంగా జరిగింది. పాతబస్తీలోని ప్రధాన ఆలయాల్లో భవిష్యవాణి కార్యక్రమం జరిగిన అనంతరం ఊరేగింపు ప్రారంభమైంది. ఆదివారం అమ్మవారికి సమర్పించిన బోనాల అనంతరం సోమవారం పాతబస్తీ వీధుల్లో భక్తిశ్రద్ధలతో సామూహిక ఊరేగింపు కొనసాగింది. ఈ సామూహిక ఘటాల ఊరేగింపులో ప్రధాన పాత్ర వహించిన మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయం, సుల్తాన్‌షాహీ జగదాంబ ఆలయాలకు చెందిన శకటాలు, కళాకారుల విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం అమ్మవారి ఘటం అంబారిపై ఊరేగింపులో ముందు వరుసలో ఉంది. బోనాల ఫలహారం బండ్ల ఊరేగింపులు భవిష్యవాణి, బలిగంప పూజలు జోరుగా నిర్వహించారు. పోతరాజుల వీరంగాలు, శివసత్తుల పూనకాలతో ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఫలహార బండ్ల ఊరేగింపును తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. – చార్మినార్/ జోన్ల బృందం

ధ్వజ స్తంభం ఏర్పాటు చేయాలి

చాంద్రాయణగుట్ట: భక్తులందరినీ చల్లంగా చూస్తానని లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారిని ఆవహించిన అనురాధ సోమవారం భవిష్యవాణి (రంగం) వినిపించారు. ఆలయం వద్ద పూజలు సక్రమంగా జరగకుండా అడ్డుపడుతున్నారని.. ఇలాంటి అడ్డుకట్టలను మానుకోవాలన్నారు. ఐదు వారాలు ఇంటి నుంచి గండ దీపాలు తీసుకొచ్చి.. శాంతి పూజలు నిర్వహించాలన్నారు. ధ్వజ స్తంభం ఏర్పాటు చేయాలన్నారు. పొలిమేర చూట్టూ తిరుగుతూ చల్లంగా చూస్తానన్నారు.

పోతరాజు సందడి..

చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయ అధికారిక పోతరాజు పోసాని అశ్విన్ భక్తజన సందోహం నడుమ ఊరేగింపు సోమవారం అంగరంగ వైభవంగా కొనసాగింది. మేకలబండలో తన నివాసం నుంచి వేలాది భక్తుల సందడి నడుమ ప్రారంభమైన ఊరేగింపు ముందుకు కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు ఆలయానికి చేరుకుంటాడని భావించినప్పటికీ.. 6 గంటల అనంతరమే పోతరాజు ఆలయానికి చేరుకున్నాడు.





జాంబాగ్‌లో మంత్రి తలసాని, నందకిశోర్ వ్యాస్ బిలాల్



చుడిబజార్‌లో ఫలహారం బండి ఊరేగింపు..



వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మమతాగుప్తా, సంతోష్‌గుప్తా



సతీష్‌కుమార్‌ను సత్కరించిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



అమ్మవారి పూజల్లో పాల్గొన్న గాయకుడు రాహుల్ సిప్లిగంజ్



జగదాంబిక మహంకాళికి ప్రత్యేక పూజలు



మీరాలంమండిలో..



తొట్టెలకు పూజలు చేసిన డిఫెన్స్ కాలనీ సలహాదారుడు శ్రీశైలంయాదవ్ తదితరులు



బోనాల ఉత్సవాల్లో శ్రీనివాస్



మీరాలంమండిలో బోనాలెత్తుకున్న మహిళా భక్తులు



గౌలిపురా కోట మైసమ్మకు పూజలు నిర్వహిస్తున్న కేఎస్.ఆనంద్‌రావు, శ్యాంరావు ముదిరాజ్



ఘటాల ఊరేగింపులో పాల్గొన్న సుల్తాన్‌షాహీ జగదాంబ ఆలయం కమిటీ ప్రతినిధులు



ఊరేగింపులో కోట్ల అలీజాలోని కోట మైసమ్మ ఆలయం కమిటీ అధ్యక్షుడు రాయికోటి బాబురాజా



ఊరేగింపులో గౌలిపురా భరత్ మాతా ఆలయ కమిటీ ప్రతినిధులు



కసరట్ట నల్లపోచమ్మ ఘటానికి స్వాగతం పలుకుతున్న శ్రీనివాస్‌రావు, నర్సింగ్‌రావు



గోల్కొండ నయాఖిలా శాతం చెరువు వద్ద కట్ట మైసమ్మకు బోనాలు



అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్



ఉప్పుగూడ మహంకాళి ఆలయంలో భవిష్యవాణి వినిపిస్తున్న అనురాధ



టీటీడీ బోర్డు(ఎల్ఏసీ) సభ్యుడు మోహన్‌ను సన్మానిస్తున్న పుప్పాల రఘు మోహన్‌రావు



దుర్గానగర్‌లో .. నరహరిచారి, బాబు, గోపాల్, హరిఓం, దేవేందర్



రంగంలో భవిష్యవాణి వినిపిస్తున్న రేణుకమ్మ

వర్షాలు పడితే సద్వినియోగం చేసుకోలేదు..

లంగర్‌హౌస్: వర్షాలు కురిపిస్తే సద్వినియోగం చేసుకోకుండా ఇప్పుడు వర్షాలు పడట్లేవని ఏడుస్తున్నారు ఎందుకు అని భవిష్యవాణిలో రేణుకమ్మ చెప్పింది. లంగర్‌హౌస్ ప్రధాన ఆలయాల వద్ద జంతు వద నిషేధం స్థానికులు స్వచ్ఛందంగా అమలుపరుస్తున్నారు. దీంతో అమ్మవారికి గావు కార్యక్రమం శాఖాహారిగా చైర్మన్ క్రిష్ణాయాదవ్ ఆధ్వర్యంలో బాలుడు బైండ్ల భాస్కర్ దండకాలు చదువులు నిర్వహించారు. అనంతరం బుజిలీ మహంకాళి ఆలయం వద్ద రంగం కార్యక్రమం నిర్వహించారు. భవిష్యవాణిలో రేణుకమ్మ మాట్లాడుతూ.. బొడ్రాయిలు స్థాపించారు అందరిపై నా చల్లని చూపులు ఉంటాయన్నారు. మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్, శివకుమార్, రవికాంత్, భాస్కర్, జగదీష్‌యాదవ్, పరమేష్ పాల్గొన్నారు.

అభినందనలు

చార్మినార్: తెలంగాణ నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగిన 5వ బాలుర జాతీయ బాక్సింగ్ చాంపియన్‌షిప్–2023లో ఇద్దరు జూనియర్ బాక్సర్లు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. పాతబస్తీలోని హబీబ్ ముస్తఫా బాక్సింగ్ అకాడమిలో శిక్షణ పొందిన వీరిని కోచ్ సయ్యద్ హబీబ్ ముస్తఫా సోమవారం అభినందించారు. కొంత కాలంగా హబీబ్ ముస్తఫా బాక్సింగ్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మహమ్మద్ అబ్దుల్ హదీ ఉమైర్ (44–46 కిలోల విభాగంలో), హంజా మహమ్మద్ అహ్మద్ (75–80 కిలోల విభాగంలో)లు 5వ జాతీయ స్థాయి బాలుర విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరి కోచ్ సయ్యద్ హబీబ్ ముస్తఫా మాట్లాడుతూ.. ఈనెల 9 నుంచి 14వ తేదీ వరకు అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో జరిగిన జాతీయ స్థాయి చాంపియన్‌షిప్ పోటీల్లో తమ అకాడమీకి చెందిన ఇద్దరు బాక్సర్లు మెడల్ సాధించారన్నారు.



మెడల్ సాధించిన వారితో కోచ్ హబీబ్ ముస్తఫా

పద్మశాలీల అభ్యున్నతికి కృషి

గోల్కొండ: పద్మశాలీల అభ్యున్నతికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నాని తెలంగాణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయనను గుడిమల్కాపూర్‌లోని కనక దుర్గ అమ్మవారి ఆలయంలో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. ఐక్యత ద్వారానే పద్మశాలీలు తమ హక్కులను పొందగల్గుతున్నారని ఆయన అన్నారు. కోడూరి శ్రీధర్ సాగర్ తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

గోల్కొండ: సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కౌసర్ అన్నారు. సోమవారం ఆయన టోలిచౌకి మేరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, అయితే ప్రజలు నేరుగా తనకు తమ సమస్యలను విన్నవించుకోవడానికి ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు ఎన్నో సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు.



సంస్కృతికి ప్రతీక బోనాలు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల వేడుకలు ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కె.దామోదర్ గుప్తా అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత ఆర్ట్స్ అకాడమి ఏబీసీ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో తెలంగాణ బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారుల, కళాకారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం పలువురు నాట్య గురువులను, వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులను సన్మానించారు. సినీ నటి దివ్యవాని, అడిషనల్ డీసీపీ తేజావత్ రామ్‌దాస్, భారత ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపకుడు లయన్ రమణరావు, ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లలిత పాల్గొన్నారు.



అడిషనల్ డీసీపీ రామ్‌దాస్‌ను సన్మానిస్తున్న దామోదర్ గుప్తా తదితరులు

అమర్ సింగ్‌కు సన్మానం

గోల్కొండ: అందరి సహకారంతోనే బోనాల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించగలిగామని కార్వాన్‌లోని దర్బార్ మైసమ్మ ఆలయ కమిటీ ట్రస్ట్ కమిటీ చైర్మన్ అమర్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా జగదాంబిక మహంకాళి అమ్మవారి వృత్తి పని సంఘం వారు సోమవారం ఆయనను దర్బార్ మైసమ్మ ఆలయ ప్రాంగణంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మల సాయిబాబాచారి, బి. శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.